ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 20 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 8



## కలెక్టర్‌కు ఆహ్వానం

ప్రజాపక్షం/యాదాద్రి : ఈ నెల 23న జరిగే యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి బంగారు విమాన గోపురం మహా కుంబాభిషేకం సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావును యాదగిరిగుట్ట ఆలయ ఏఓ భాస్కర్ రావు ఆహ్వానించారు.

# దారులన్నీ.. ‘పెద్దగట్టు’కే!

### కదిలిన ఊరు.. వాడా
### ఘనంగా నెలవారం
### కేసారానికి దేవరపెట్టె తరలింపు








**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** రెండేళ్ళకు ఒక మారు జరిగే శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతరకు బుధవారం 4వ రోజు కూడా భక్తులు లక్షలాదిగా తరలి వచ్చారు. దారులన్ని పెద్దగట్టుకే అనేలా ఊరు.. వాడ నుండి భక్తజనం భారీగా తరలి వచ్చి గట్టుపై ఉన్న శ్రీ లింగమంతులస్వామి, చౌడమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తమను చల్లంగా చూడాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. భక్తులు గట్టుపై ఉన్న చౌడమ్మ తల్లికి మేకలు, గొర్రెలు, కోళ్ళను బలి ఇచ్చి బోనాలను సమర్పించారు. పల్లె జనం ఉదయం తరలి రాగా సూర్యాపేట పట్టణవాసులు సాయంత్రం 4 గంటల నుండి పెద్దగట్టుకు బారులు తీరారు. పోతురాజుల వీరంగం.. శివసత్తుల నృత్యాలు అలరించాయి.

ఘనంగా నెలవారం
**కేసారానికి దేవరపెట్టే తరలింపు**

జాతర 4వ రోజు యాదవ పూజారులు ఘనంగా నెలవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గట్టుపై ఉన్న చౌడమ్మ తల్లికి గొర్రేపోతును బలి ఇచ్చి బోనం చెల్లించారు. జాతరకు ముందు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు సమీపంలోని చిట్టాయిపాలెం గ్రామం నుండి తీసుకవచ్చిన కేసారం గ్రామంలో మెంతనబోయిన వంశీయుల ఇంట్ల ఉంచగా తిరిగి అక్కడికి తరలించారు. ఈ సందర్భంగా శివసత్తుల విన్యాసాలు, బేరీల చప్పుళ్లతో లింగా... ఓ లింగా.. శివనామస్మరణతో యాదవ పూజారులు, భక్తులు కోలాహలం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్టుబోర్డు చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, ఈఓ కుశలయ్య, పాలక వర్గ సభ్యులు, యాదవ పూజారులు, యాదవ కుల పెద్దలు పాల్గొన్నారు.

**లింగన్నను దర్శించుకున్న ప్రముఖులు**

జాతర సందర్భంగా పెద్దగట్టుపై కొలుదీరిన శ్రీ లింగమంతులస్వామిని బుధవారం రాష్ట్ర రోడ్డు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ, ఆలేరు, నకిరేకల్, తుంగతుర్తి శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, బీర్ల అయిలయ్య, వేముల వీరేశం, మందుల సామేల్‌లతో పాటు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, టిపిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర పోలీస్ శాఖ మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణలు దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

















పెద్దగట్టు
జాతర
చిత్రాలు







## వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్, ఏఐటీయూసీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ యాదయ్య దంపతుల కుమార్తె తన్వికశ్రీ విజయ్‌ల వివాహం బుధవారం మండల కేంద్రంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు పాల్గొన్నారు.

## మాథ్స్ ఒలంపియాడ్‌లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వెలువడిన శ్రీనివాస రామానుజన్ మాథ్స్ ఒలంపియాడ్ ఫలితాల్లో పట్టణంలోని కాకతీయ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల డైరెక్టర్ చీదళ్ల వెంకట్ బుధవారం అన్నారు. నంద్యాల సాత్విక్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు, నల్ల సాయి రాష్ట్ర స్థాయి 4వ ర్యాంకు, కట్టా వెంకటేశ్వర్‌రెడ్డి, గార్లపాటి శ్రీకర్‌రెడ్డి, ఉబ్బపల్లి మహేష్‌లు జిల్లా మొదటి స్థానం, గుండ్ల హర్షవర్ధన్‌రెడ్డి, కె.విహార్‌లు జిల్లా రెండవ స్థానాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో పోటీతత్వం పెంచి వారి భవిష్యత్తును నిర్ధేశించి వారు ఎంచుకున్న రంగాల్లో ముందుకు తీసుకెళ్తాయని అన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## క్రిమిసంహారక మందుల వాడకంపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండలంలోని దిర్శనచర్ల గ్రామంలో బుధవారం ఇన్సెక్టీ సైడ్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో స్టివార్డ్ షిప్ దినోత్సవం సంర్భంగా రైతులకు క్రిమిసంహారక మందుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఈ కె ఉపేందర్ మాట్లాడుతూ పురుగుల మందు పొలంలో పిచికారి చేయు విధానంలో రైతులు మెలకువలు పాటించాలన్నారు. పిచికారి చేయడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు పాల్గొన్నారు.



## పూల రవీందర్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో నిలిచిన బీసీ అభ్యర్థి పూల రవీందర్‌ను గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అపెక్స్ కమిటీ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తమరావు,హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వరరావు పటేల్,హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వతం సతీష్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని టౌన్‌హాల్లో మున్నూరుకాపుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్ష,కార్యదర్శులు ధూళిపాళ శ్రీనివాస్,



రాయల వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు కోల నాగేశ్వరరావు,నియోజకవర్గ నాయకులు పాలేటి రామారావు, రాము,మేకల సైదయ్య,రామిశెట్టి రాము, కాల్వ శ్రీనివాస్‌రావు,కొట్టు శేఖర్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హుజూర్‌నగర్ పట్టణ ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక డి.బి స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ సైబర్‌క్రైమ్స్,డ్రగ్స్,ట్రాఫిక్ రూల్స్,రోడ్డుప్రమాదాలు,దొంగతనాలు గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని,చట్టాల గురించి అవగాహన కలిగిఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె.వి ప్రసాద్,పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోలాట బృందంను అభినందించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నూతనకల్:** మండలంలోని బక్కహేమ్లా తండ గ్రామ పంచాయతీలోని శ్రీ దండుమైసమ్మ తల్లి, శ్రీ ఆంజనేయస్వామి కోటాల బృందాలను బుధవారం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అభినందించారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో జరిగిన ర్యాలీలో కోలాట కళాకారులు చేసిన గిరిజన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తుంగతుర్తిలో జరిగిన సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ఉత్సవ కమిటీ నియోజకవర్గ ప్రధాన కార్యర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో లంబాడీలు భారీగా తరలి సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార్ కార్యక్రమంలో




పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్ నాయక్, గుగులోతు వీరన్న నాయక్, రాజు నాయక్, లవకుశ, దామోదర్, భాన్యా నాయక్, పాతులోతు జలేందర్ నాయక్, నాగు, రవి, రమేష్, వెంకన్న, సీతారాం పాల్గొన్నారు.

## కామ్రేడ్ తిప్పర్తి శేఖర్‌రెడ్డి సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం/డిండి :** కామ్రేడ్ తిప్పర్తి శేఖర్‌రెడ్డి సిపిఐ పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి ఖానాపూర్ గ్రామంలో అమరజీవి కామ్రేడ్ తిప్పర్తి శేఖర్‌రెడ్డి 39వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యకర్తలతో కలిసి శేఖర్‌రెడ్డి స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.



ఈసందర్భంగా విజేందర్‌రెడ్డి మాట్లాడుతూ 38 సంవత్సరాల క్రితం ఖానాపూర్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘ భవన నిర్మాణం సందర్భంలో ప్రమాదవశాత్తు కామ్రేడ్ శేఖర్‌రెడ్డి మరణించారని ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. కామ్రేడ్ శేఖర్‌రెడ్డి ఖానాపూర్ గ్రామ మొదటి సర్పంచ్‌గా, డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతు సంఘం కార్యదర్శిగా, డిండి మండలం ఏర్పడిన తరువాత సిపిఐ మొదటి మండల కార్యదర్శిగా, దేవరకొండ తాలుకా ఏఐవైఎఫ్ కార్యదర్శిగా, దేవరకొండ తాలుకా రైతు సంఘం కార్యదర్శిగా, తాలుకా సిపిఐ కార్యదర్శిగా అనేక బాధ్యతలు సిపిఐ పార్టీలో సమర్ధవంతంగా నిర్వహించారని పార్టీకి ప్రజలకు ఎనలేని సేవలందించిన శేఖర్‌రెడ్డి, శ్రీశైలం సొరంగం ద్వారా దేవరకొండ ప్రాంతానికి సాగునీరు అందించాలని 40 సంవత్సరాల క్రితమే ప్రభుత్వం దృష్టికి తేవడానికి 12వందల ఎడ్ల బండ్లతో దేవరకొండలో భారీ ప్రదర్శన నిర్వహించారని గుర్తు చేశారు. దేవరకొండ తాలుకాలో ప్రజా సమస్యలపై నిర్వహించిన సిపిఐ ఉద్యమ అనేక కార్యక్రమాల్లో నాయకత్వం వహించిన విప్లవ నాయకుడు కామ్రేడ్ తిప్పర్తి శేఖర్‌రెడ్డి అని కొనియాడారు. శేఖర్‌రెడ్డి సేవలు, పోరాటాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ వారి ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నారయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, పెద్ద జంగయ్య, వెంకటయ్య, తిరుపతయ్య, శ్రీను, సైదమ్మ, సునిత, ముత్తమ్మ, అలివేలు, లక్ష్మ మ్మ, సిరిములు తదితరులు పాల్గొన్నారు.



## స్వయంభు భక్తాంజనేయ స్వామి ఉత్సవాలు

**ప్రజాపక్షం/ హాలియా:** హాలియాలోని శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి జీర్ణోద్ధారణ సహిత విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు బుధవారం కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం ఆంజనేయస్వామి భక్తులు భక్తాంజనేయ వ్రత కార్యక్రమాలు చేపట్టి ఉత్సవాలను ప్రారంభించారు. శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి జీర్ణోధారణ సహిత విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలను పురస్కరించుకొని హాలియాలోని పెద్ద ఎత్తున భక్తులు ఆంజనేయ స్వామి మాల ధరించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే బుధవారం ఆంజనేయ స్వాములతో ఆంజనేయ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు. నాలుగు రోజులపాటు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్వాములు తెలిపారు.

## వేణుగోపాల్‌రావుకు ఘన నివాళి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణానికి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది పసులూరు వేణుగోపాల్‌రావు మృతిపట్ల మిర్యాలగూడ మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, న్యాయమూర్తులు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం వేణుగోపాల్‌రావు హైకోర్టులో ఓ కేసులో ఆర్గ్యుమెంట్ చేస్తుండగానే కుప్పకూలిపోగా న్యాయవాదులు,న్యాయమూర్తి వేణుగోపాల్‌రావును ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. వేణుగోపాల్‌రావు మిర్యాలగూడ పట్టణంలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసి అంచెలంచెలుగా న్యాయవాదిగా ఎదిగారని పలువురు న్యాయవాదులు అన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణారెడ్డి, సకినాల వేలాద్రి, ప్రతాప్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, మన్నెం మనోహర్‌రెడ్డి, రఘురామారావు, రాములు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న 'అభ్యాస్' విద్యార్థులు

**ప్రజాపక్షం/వేములపల్లి:** తనతో పాటు చదువుతున్న తోటి విద్యార్థిని గుండెబోయిన ఈశ్వరి అకాల మరణం చెందడంతో ఆమెతో పాటు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, వేములపల్లి మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన ఈశ్వరి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. స్నేహితురాలు మృతితో కుటుంబం కుంగిపోకుండా తోడుగా మేమున్నామంటూ మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు. చిన్నతనంలో విద్యార్థులు చేసిన సహకారానికి ఐక్యతకు పాఠశాల చైర్మన్ వంగాల పుష్పలత నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.





## సంజీవరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు మండల నూతన కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించబడ్డ బాస్కరుని రఘునాథరాజు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమించబడ్డ కొంతం మోహన్ రెడ్డిలు ప్రస్తుత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగపురం మలేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా యెల్లంల సంజీవరెడ్డి రఘునాథరాజు, కొంతం మోహన్ రెడ్డిలను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం ఆహర్నిశలు కష్టపడేవారికి కాంగ్రేస్ పార్టీ గుర్తింపు కల్పిస్తుందని, పార్టీ అభివృద్ధి కోసం తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** ప్రజల శాంతి భద్రతల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దురుసు ప్రవర్తన, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరికైనా కఠిన చర్యలు తప్పవని తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ హెచ్చరించారు. మండలంలోని ముల్కలపల్లిలో సోమవారం జరిగిన మల్లన్న జాతర బ్రహ్మోత్సవాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసుల పట్ల ఆటంకం కలిగించిన గుజ్జవాని కుంట తండాకు చెందిన అశోక్, జేథీరాం తండా సాజన్ అనే ఇద్దరు యువకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపడం జరిగిందని ఆయన తెలిపారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

**ప్రజాపక్షం/నూతనకల్:** వేసవికాలంలో తాగునీటి ఎద్దడి నివారణకు సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. మండల పరిధిలోని ఏఏ గ్రామాల్లో నీటి ఎద్దడి ఉందో ముందే గుర్తించాలని సూచించారు. దాని కోసం నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ 69డిబిఎం నుండి రైతులు సాగు చేసిన పంట భూములకు చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందించే తాగునీటికి ఏలాంటి అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## స్వర్ణగిరిలో అద్భుతం



**ప్రజాపక్షం/భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా మానెపల్లి హిల్స్‌పై వెలుగొందుతున్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి పాదాలను సూర్యకిరణాలు నేరుగా తాకాయి. ఈ అద్భుత దృశ్యం బుధవారం ఉదయం స్వర్ణగిరి దేవాలయంలో చోటుచేసుకుంది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల శుభారంగవేళ సూర్యకిరణాలు స్వామివారి పాదాలను తాకడంతో శ్రీవారిని దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యానికి లోనయ్యారు. సూర్యభగవానుడు కుంభ రాషిలో ప్రవేశించిన ఏడో రోజున ఏడు నిమిషాలు స్వర్ణగిరిలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారి పాదాలను సూర్యకిరణాలు అభిశేకించాయి. అర్సవెల్లి సూర్యనారాయణస్వామి ఆలయం, నాగలాపురం వేద నారాయణ స్వామివారి ఆలయంలో సూర్యకిరణాలు గర్భగుడిలోకి ప్రవేశించిన నేరుగా స్వామివారి పాదాలను అభిశేకించే దృశ్యాలు విధితమే. ఆద్యాత్మిక సౌరభాన్ని పెంపొందిస్తున్న స్వర్ణగిరి క్షేత్రం సకల శుభాలను ప్రసాదిస్తుందని ఆలయ నిర్వహకులు మానెపల్లి మురళికృష్ణ, గోపి కృష్ణలు తెలియజేశారు.

## ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని రహీంఖాన్ గూడ గ్రామంలోగల శ్రీ అన్నవరం అలివేలిమంగ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో బుధవారం నూతనంగా ప్రతీష్ఠించనున్న శివాలయ కార్యక్రమంలో భువనగిరి మాజి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ భక్తిమార్గంలో పూజలు నిర్వహించాలని అప్పుడే ముక్తి లభిస్తుందని తెలిపారు. అనంతరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువా, పూలమాలతో శేఖర్‌రెడ్డిని సన్మానించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, హిందుస్తాన్ కార్మిక యూనియన్ అద్యక్షులు గాదె కవిత నరేందర్ రెడ్డి, గ్రొరెల మేకల సంఘం మండల అధ్యక్షులు సోమ రమేష్ పాల్గొన్నారు.
మండలంలోని రహీంఖాన్‌గూడ గ్రామంలో శ్రీఅన్నవరం అలివేలిమంగ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా ప్రతీష్టించకున్న శివాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి పింగల్‌రెడ్డి, పొట్టోల్ల శ్యాంగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మానవాళిని సన్మార్గంలో నడిపిన మహనీయుడు

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** మానవాళిని సన్మార్గంలో నడిపిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆంగోతు సోమ్లా నాయక్ అధ్యక్షతన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి బోగ్ బండార్ నిర్వహించిన గిరిజనులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘ సంస్కర్త అని చెప్పారు. తన పాటలు, రచనలు, బోధనల ద్వారా సేవాలాల్ మహారాజ్ లంబాడీలను జాగృతం



చేసి ఇతర కులాల వారికి ఆదర్శమూర్తిగా నిలిచారన్నారు. ఆయన చూపిన మార్గం, బోధనలు నేటి తరానికి ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బంజార నాయకులు జమ్మిలాల్ నాయక్, గుగులోతు కృష్ణ నాయక్, రాజారాం నాయక్, వీరన్న నాయక్, బాణోతు శ్రీను, గిరిజనులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధే లక్ష్యం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను తెలియజేస్తూ మన ప్రపంచాన్ని మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నాయి అవి పేదరికం, అసమానతలను అంతం చేయడానికి,అందరు ప్రజలు ఆరోగ్యం, న్యాయం శ్రేయస్సును ఆస్వాదించేలా చూసుకోవడానికి చర్య తీసుకోవడానికి ఐసిఎస్ఎస్ ఆర్ ఆర్‌యస్‌ఆర్‌సి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ చైర్మన్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన నేషనల్ సెమినారు ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అన్ని సమస్యలు అధిగమిస్తూ ఆర్థికంగా మూడో స్థానంలోకి ఉన్నది అన్నారు. జాతీయ సెమినార్లు నిర్వహించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ప్రొఫసర్ మల్లయ్య మాట్లాడుతూ వివిధ విశ్వవిద్యాలయాల నుండి ఆచార్యులు, సహాచార్యులు, పరిశోధన విద్యార్థులు, ప్యానల్ చర్చలో పాల్గొనడం జరిగింది, సుస్థిర అభివృద్ధి అంశంపై పేపర్లను ప్రెజంట్ చెయ్యడం జరిగింది.అదే విధంగా సావనీర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగాధిపతి ప్రొఫసర్ ఫరీదా బేగం, ప్రొఫసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆకుమార్తి నాగేశ్వర రావు,ప్రొఫసర్ ఎం రాములు,బి ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫసర్ డాక్టర్ దయాకర్,కన్వీనర్ డాక్టర్ బి మునిస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఆది మల్లేశం ,కోఆర్డినేటర్ డాక్టర్ కిరీటం, నర్సింగ్ కోటయ్య ,హాబీ అంకుష్, దినేష్ ,అనిల్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం/మోటకొండూరు** : మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ కురుమ సంఘం అధ్యక్షులు మాజీ వార్డు సభ్యులు మోటె అంజయ్య కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధరాజు, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంజయ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు భూమండ్ల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు వంగాల మల్లేష్ గౌడ్, బుగ్గ కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు కొల్లూరు యాదగిరి, మేడికుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పన్నాల బుచ్చి రెడ్డి, నాయకులు ఏదుల మల్లారెడ్డి, జీవిలికపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజనులకు అన్యాయం చేస్తే మరో భూపోరాటం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** దళిత బహుజనులకు అన్యాయం చేస్తే మరో భూపోరాటం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వాడపల్లి శేఖర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని కొత్త గూడెం గ్రామంలో దళిత బహుజనులకు గత 70 సంవత్సరాల క్రితం ఆటి సిపిఎం పోరాట ఫలితంగా ఇండ్ల స్థలాలు, సేద్యం కోసం ఓ భూస్వామి దానం చేసిన భూమిని ఆయన వారసులు తిరిగి బలవంతంగా తీసుకోవడానికి ప్రయత్నించడం సరైంది కాదన్నారు. సర్వే నెంబర్ 249,258 సర్వే నెంబర్‌లో నిర్మించుకున్న ఇండ్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 150 మంది దళితులు ఇండ్లు నిర్మాణం చేసుకొని 70 ఏళ్లు అవుతుందన్నారు. 1986లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం 70 ఇండ్లను మంజూరు చేయగా దళితులు నిర్మించుకున్నారని చెప్పారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం మరో 80 ఇళ్ళను మంజూరు చేయగా పేదలు నిర్మించుకున్నారని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ రికార్డు ప్రకారం దళిత, బహుజనులు ఇంటి పన్నులు కూడా చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోమగుండ్ల నరేష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, నాగేశ్వర్ రావు, సోమయ్య, వెంకటయ్య, దేవయ్య పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

**ప్రజాపక్షం/మఠ్రిగూడ:** మండల వనరుల కేంద్రం మర్రిగూడ లో బుధవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. సమావేశంలో ఇటీవల డాక్టరేట్కు ఎంపికైన ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం కు మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, ఎస్ ఓ, వీరేంద్ర కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్, మాలతి , శారద, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు పాల్వాయి వెంకట్ రెడ్డి, రజనీకాంత్, విట్టల్, అంజయ్య, రాజేశ్వరి, శంకర్ శ్రీరామ్, శ్రీను, బిక్షం, వెంకటయ్య, అల్వాల్ రెడ్డి, కృష్ణారెడ్డి నవీన్, రమణ, ప్రధానోపాధ్యాయ బృందం, సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.





## పాఠశాల మైదానం చదును

ప్రజాపక్షం/చండూరు: మనబడి...మన చేయూత కార్యక్రమంలో భాగంగా చండూరు మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానాన్ని బుధవారం చండూరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త , కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ హైమద్ తన సొంత నిధులతో జెసిబి ,ట్రాక్టర్ సహాయంతో పాఠశాల మైదానం తో పాటు క్రీడా మైదానంను మట్టిపోసి చదును చేయించారు. సుమారు 20వేల రూపాయలతో పాఠశాల మైదానం ను చదును చేయించిన మహమ్మద్ హైమద్‌ను సహకరించిన మజీద్, యాదగిరిరెడ్డి , కరుణాకర్‌రెడ్డి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండ్ల బిక్షం అభినందించారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలకు బయలుదేరిన నాయకత్వం




ప్రజాపక్షం/దేవరకొండ : 19, 20తేదీలలో నల్గొండ పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 45వ మహాసభలకు దేవరకొండ నుండి విద్యార్థి నాయకత్వం మంగళవారం బయలుదేరారు. వారిలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు ఇద్దిరాములు, రాకేష్, చరణ్, సిద్ధు, రాజు, రాకేష్, నందిని, సరస్వతి, భరత్, యశ్వంత్, మనోజ్, శరత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో చెరువు కట్టపై చెట్ల తొలగింపు

ప్రజాపక్షం/ వేములపల్లి: మండల కేంద్రంలోని రావువారిగూడెం వెళ్లే బాటకు చిన్నచెరువు కట్ట దట్టమైన కంప చెట్లతో నిండిపోయి ఉన్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో చెట్లను తొలగించి ఆ బాట వెంట వెళ్తున్న రైతులకు మత్స్య కార్మికులకు బాటసారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని ఉద్దేశంతో తొలగించినట్లు ఆయన తెలిపారు ఆయన వెంట మత్స్య సహకార సంఘం చైర్మన్ పందిరి శ్రీనివాస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగేళ్ల సత్తిరెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పుట్టల వెంకన్న మత్స్య సహకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వాడపల్లి దేవాలయంలో భక్తులకు ఏర్పాట్లు



ప్రజాపక్షం/మిర్యాలగూడ (దామరచర్ల): మహాశివ రాత్రి సందర్భంగా దామరచర్ల మండలం వాడపల్లి మీనాక్షి అగస్తీశ్వర స్వామి దేవాలయంలో అవసర మైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.బుధవారం ఆమె వాడపల్లి మీనాక్షి అగస్తీశ్వర స్వామి ఆలయాన్ని సందర్శిం చారు.ప్రసిద్ధ శైవ క్షేత్రాలలో ఒకటైన మీనాక్షి అగస్తే శ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సంద ర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, అందువల్ల ఏర్పాటల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకో వాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణా నదిలో లోతట్టు ప్రాంతంలో నీరు ఉన్నందున భక్తు లకు స్నానం ఆచరించేందుకు ఇబ్బంది అవుతుం దని, అందువల్ల షవర్ బాత్ ఏర్పాటు చేయాలని ఆర్డ బ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అలాగే తాగు నీటి కొరత లేకుండా చూడాల్సిందిగా ఆమె ఆదేశం చారు. అంతేకాక ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలు , గ్రామంలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ను ఆదేశం చారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాల యంలో పరిసరాలను ,వంటగదిని, తరగతి గదు లను, వాష్ రూమ్ మరుగుదొడ్ల పరిశీలించారు.నెల లోపు అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తిచే యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశం చారు.మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి పూజిత ఫర్టిలై జర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి యూరి యాకు ఎలాంటి కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని, ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని ఆమె ఆదేశించారు.ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహ సిల్దార్ జవహర్లాల్ ,వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జ్యోతి ,అనువంశిక ధర్మకర్త సిద్ధయ్య, ఎంపీడీవో ,మెడికల్ ఆఫీసర్ తదిత రులు ఉన్నారు.



# రీచ్‌ల నుండి సరఫరా చేసే ఇసుకపై నిఘా



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం/నల్లగొండ (శాలిగౌరారం): వంగమర్తి, ఇటుకల పహాడ్ ఇసుక రీచ్ లనుండి సరఫరా చేసే ఇసుక పై పూర్తి నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.బుధవారం ఆమె జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మైనింగ్ ,తదితర శాఖల అధికారులతో కలిసి శాలిగౌరారం మండలం, వంగమర్తి, ఇటుకల పహాడ్ ఇసుక రీచ్ ల వద్ద ఇసుక తవ్వే ప్రాంతాలను తనిఖీ చేశారు.కాగా వంగమర్తి ,ఇటుకలపహాడ్ రీచ్ ల వద్ద ఇసుక తవ్వే ప్రాంతాలలో ఇదివరకే సిసి కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా, వే బ్రిడ్జి, ఇసుకును లోడ్ చేసే చోట రాత్రి సమయాల్లో కూడా స్పష్టంగా కనిపించే సామర్థ్యం కలిగిన సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సంవత్సరం వంగమర్తి ఇసుక రీచ్ నుండి లక్ష 16 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను తీసినట్లు అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, ఇసుక సరఫరాను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉండాలని చెప్పారు .ఎట్టి పరిస్థితులలో పరిమితికి మించి లోడును తీసుకువెళ్లకూడదని, అన్ని అంశాలకు రికార్డులు, రిజిస్టర్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇటీవల ఎస్పీ ఆదేశాల మేరకు వంగమర్తి ఇసుక రీచ్ వద్ద 24 గంటలు తనిఖీ చేసే విధంగా పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగింది ఈ విషయాలన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేస్తున్నది, లేనిది పరిశీలించే నిమిత్తం జిల్లా కలెక్టర్, ఎస్పీ ,మైనింగ్ అధికారులు సందర్శించారు. కాగా జిల్లాలో వంగమర్తి తో పాటు, ఇంకా 24 ఇసుక రీచ్ లు ఉన్న విషయం తెలిసిందే .వీటి ద్వారా ప్రభుత్వ పనులకు ముఖ్యంగా ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, తదితర శాఖలకు ఎంత ఇసుక అవసరం ఉందో దానికి సంబంధించిన విధివిధానాల రూపకల్పన విషయమై గురువారం సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ వంగమర్తి ఇసుక రీచ్ నుండి ఇసుక అక్రమంగా రవాణా కాకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు, తదితర విషయాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. భూగర్భ జల వనరుల శాఖ సహాయ సంచాలకులు జాకబ్,ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు .

## ప్రశంసాపత్రం అందుకున్న కొమ్ము జవహర్



ప్రజాపక్షం/తుంగతుర్తి: మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జవహర్ బుధవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువక్రాంతి బునయాది ప్రశంస పత్రాన్ని అందుకు న్నారు. యూత్ కాంగ్రెస్ శిక్షణ కార్యక్రమంలో చివరి రోజు ఏఐసిసి సభ్యులు, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చక్కిని శివచరణ్ రెడ్డి, ఇన్‌చార్జీ సురబి చేతుల మీదుగా హైదరాబాద్ ఈ ప్రశంస పత్రాన్ని అందుకు న్నారు. జవహర్ ప్రశంస పత్రం అందుకోవడం పట్ల పలువురు నాయకులు, హర్షం వ్యక్తం చేశారు.




# బ్యాంకర్లు రుణలక్ష్యాన్ని సాధించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: బ్యాంకర్లు తమ రుణ లక్ష్యాన్ని సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిసి త్రైమాషిక సమావేశం కన్వీనర్ చామల బాపూజీతో బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యవసాయరంగ రుణాలకు కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. పంట రుణాల్లో ఈ వార్షిక బడ్జె ట్‌లో రూ. 2942.48 కోట్లు లక్ష్యం కాగా రూ. 3406.84 కోట్లు సాధించి 115.78శాతం వృద్ధి సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక వార్షిక బడ్జెట్‌లో రూ. 2683.44 కోట్ల లక్ష్యం కాగా రూ. 1916.66 కోట్ల లక్ష్యాన్ని సాధించి 71.42శాతం వృద్ధి సాధించడం జరిగిందన్నారు. ప్రాధాన్యత రంగంలో రూ. 7570.66 కోట్ల లక్ష్యం కాగా రూ. 6344.8 కోట్లు సాధించగా 83.81 వృద్ధి సాధించడం జరిగిందని చెప్పారు. జిల్లా వార్షిక ప్రణాళికలో వార్షిక బడ్జెట్ రూ. 8994.16 లక్ష్యం పెట్టుకోగా రూ. 8023.84 కోట్లు సాధించి 89.21 వృద్ధి సాధించడం జరిగింద న్నారు. వ్యవసాయ రంగంలో వార్షిక బడ్జెట్‌లో రూ. 5625.92 కోట్లు సాధించి 94.62శాతం వృద్ధి సాధించినట్లు చెప్పారు. బ్యాంకర్ల వారిగా సాధించిన లక్ష్యాలను అడిగి తెలుసుకున్న ఆయన కొంత మంది బ్యాంకర్లు రుణాలు అందించడంలో వెనుకబడి ఉండ డంతో తమ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. పంట రుణాల మంజూరిలో రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని సూచిం చారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ ఎజిఎం రెహమాన్, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ దినేష్, జెడ్‌పి సీఈఓ వివి అప్పారావు, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, పరిశ్రమలశాఖ అధికారి సీతారాం నాయక్, మత్స్యశాఖ అధికారి నాగులు, ఎస్‌సి కార్పొరేషన్ ఎడి ఎల్ శ్రీనివాస్ నాయక్, మైనార్టీ అధికారి జగదీష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్ఇ సర్కిల్ విద్యుత్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ ఎస్ఈ సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత విద్యుత్ వినియోగం చేస్తున్నారు... ఎంత లోడ్ అవుతుందనే వివరా లను ఎస్ఈ బి ఫ్రాంక్లిన్, డిఇ దాలి నాయుడును అడిగి తెలుసుకు న్నారు. జిల్లాలో 33/11 సబ్ స్టేషన్‌లు, 97,132/33 కెవి సబ్ స్టేషన్‌లు, 9,220/132 కెవి సబ్ స్టేషన్, 1,400/220కెవి సబ్ స్టేషన్ 1ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. రానున్న వేసవి దృష్ట్యా వ్యవసాయ రంగానికి, గృహ, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఏలాంటి అంతరాయం జరగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశిం చారు. అనంతరం సబ్ స్టేషన్‌లోని పవర్ ట్రాన్స్ ఫార్మర్ లోడ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ కమర్షియల్ పి అశోక్‌తో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



ప్రజాపక్షం/నేరేడుచర్ల: మండలంలోని రామా పురం మహాత్మాజ్యోతిరా వుపూలే గురుకుల పాఠ శాల విద్యార్థులకు బుధ వారం వైద్యశాఖ అధి కారి డాక్టర్ పి నాగిని ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాల న్నారు. దీంతోనే రోగాలు దూరమవుతాయన్నారు.

# వీర శివాజీ ఆశయ సాధనకు సారథులమవుదాం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోని ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని భాజపా దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శివాజీ యువ దళ్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ శోభాయాత్రను ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి జెండా ఊపి ప్రారంభించారు. కోలాటాల నృత్యాలు, డప్పు చప్పుల్లతో కాషాయ జెండాల మధ్యలో శోభాయాత్రను మల్లేపల్లి పుర వీధుల గుండా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో శివాజీ యువదళ్ సభ్యులు ముడిగె శేఖర్ యాదవ్, నెల్లికంటి గోపి, భూతరాజు భరత్, కొమ్మినేని ఆంజనేయులు, అంజన్, మల్లేష్, సాయి, నాగరాజు, సురేష్, నాని, మహేష్, ప్రవీన్, చందు, ఉదయ్, మధు, నాగ, ఆకాష్, అంజి తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఛత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలను బుధవారం జనయేత్రి ఫౌండేషన్ ఛైర్మన్, డాక్టర్ మునీర్‌అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్‌అహ్మద్ షరీఫ్ శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. శివాజీ మహారాజ్ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన దార్శనికుడని, గెరిల్లా యుద్ధ వ్యూహాలు, పరిపాలన సంస్కరణలు, మత సహనానికి ప్రతీక అని ఆయన సేవలను కొనియాడారు. మతాలతో సంబంధం లేకుండా అన్ని మతాల వారికి ప్రార్ధనా మందిరాలు నిర్మించి రక్షించారని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంజయ్య కాలనీలో శ్రీశ్రీశ్రీ ఛత్రపతి మహారాజ్ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సినియర్ నాయకులు ఉప్పల వెంకటేష్, అంజయ్య, భాస్కర్, చండీశ్వర్, శంకర్, రమేష్, రాజు, బిక్కు, వెంకటేష్, రాం తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని పెద్దపడిశాల గ్రామంలో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గ్రామ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లేబోయిన సందీప్, గడ్డం శ్రీకాంత్, వెంకన్న, లింగమలు, సోమయ్య, విజయ్, శ్రీకాంత్, సతీష్, పవన్, శివ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి** : భారత దేశ చరిత్రలో విశిష్ట స్థానం కలిగిన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం నార్కట్ పల్లి లో హిందూవాహిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశానికి గొప్ప వారసత్వాన్ని అందించిన యోధుడని, ఆయన పరిపాలనా తీరుతో పాటు ధైర్యసాహసాలు దేశానికి ప్రేరణగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి



భాస్కర్ రావు,మేడబోయిన శ్రీను, మునుకుంట్ల గణేష్, వడ్డెబోయిన రామలింగం, పుల్లెంల వెంకట్, పుల్లెంల మహేష్, శివాజీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నాంపల్లి:** స్వధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ



ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో పని చేయాలని శివాజీ ఉత్సవ సమితి సభ్యులు పానగంటి మహేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాజీ ఉత్సవ సమితి సభ్యులు బిరుదోజు భరత్ కుమార్, మోర సాయి, కస్తూరి మహేష్, పానగంటి శంకర్ గౌడ్, కామిశెట్టి శివ , పాల హరీష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వడ్లకొండ రమేష్, కామిశెట్టి యాదయ్య (చత్రపతి) పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ:**మండల పరిధిలోని ఎర్రగండ్ల పల్లి గ్రామంలో బుధవారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక కార్యకర్త వల్లముల సంతోష్ యాదవ్ మాట్లాడుతూ సమాజము లో సమానత్వ భావాన్ని చాటుతూ హిందూ సమాజ నిర్మాణానికి పాటుపడిన హిందూ ధర్మ రక్షకుడు శివాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నరసింహ , వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం పోచంపల్లి టౌన్‌లో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీర శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ ప్రధాన వీధి గుండా ర్యాలీ నిర్వహించారు.టపాసులను తారాజువ్వలని పేల్చి ప్రజలకు పండ్ల పంపిణి చేశారు. ఉత్సవ కమిటీ సహాయ కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, ప్రచార కార్యదర్శి బేతి నిఖిల్, కార్యవర్గ సభ్యులు ఆడేపు అరవింద్ నేత,రజినీకాంత్ వంగూరి సిద్ధు, పొట్టబత్తిని సాయినాథ్, సీతా మణికంఠ, గొట్టిముక్కల నరేందర్ సీత చక్రపాణి చిక్క కృష్ణ, డబ్బికార్ సాయిష్, గంజి బసవలింగం పాల్గొన్నారు.



ఆత్మకూర్(యం)



భువనగిరిరూరల్

# ప్రజా సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ఇంటింటి పర్యటన



**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం తెల్లవారిజామున 5 గంటలకు భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడలోని 7 వార్డులో అదనపు కలెక్టర్ గంగాధర్ (స్థానిక సంస్థలు)తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలతో వార్డు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. మహిళలతో రోజు కృష్ణ నీరు సరిపోను వస్తున్నాయ లేదా అని ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరిని ఆరా తీశారు. ఆర్ఓ వాటర్ తాగడం వల్ల కాల నొప్పులు వంటి సమస్యలు వస్తాయని అందుకు వచ్చే నీరును వేడి చేసుకొని తాగితే ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని సూచించారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న వార్డు శుభ్రత, మురుగు నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా సాఫీగా పారేలా చెత్తను తీసివేయాలని, ప్రతి రోజు శుభ్ర పరచి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, ఏ రోజు చెత్త ఆ రోజు తీసి వేసి దోమల బెడద లేకుండా చూడాలన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వార్డులో పని చేస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, బయోమెట్రిక్, ఎంత మంది పని చేస్తున్నారని పరిశీలించారు. అనంతరం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త రేషన్ కార్డులు వచ్చాయా, రేషన్ బియ్యం ప్రతి నెల వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న గ్యాస్ సబ్సిడీ వస్తుందా లేదా అని నర్సింహా అనే వ్యక్తిని రూ.500 గ్యాస్ వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. అపుడు వారు రాలేదు అని చెప్పడంతో వేంటనే సంబంధిత సివిల్ సప్లయ్ అధికారికి కాల్ చేసి సబ్సిడీ వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్స్ ఉచిత కరెంటు ఇస్తున్నారా లేదా అని అడిగి రాని వారికి సంబందిత ఎల్ ఈకి వాట్సాప్ ద్వారా అప్లికేషన్ పంపించి ఉచిత కరెంట్ వచ్చే విధముగా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ళకి దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి ఎంక్వయిరీకి వచ్చారా లేదా అని అడిగి రాని వారికి ఆర్పి ద్వారా కొత్త అప్లికేషన్ చేయించవలసిందిగా తెలియజేయడం జరిగింది. స్థానిక మహిళలు అభ్యర్థన(కోరిక) మేరకు కొత్తగా వాటర్ ట్యాంక్ నిర్మించాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అనంతరం స్థానిక దేవాలయం వెనుక కాలిగా ఉన్న ప్రదేశాన్ని శుభ్రం చేసి పూలు, పండ్ల మెక్కలు పెట్టి గార్డెన్ లాగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారికి ఆదేశించారు. ఈరోజు కాలనీలో స్పెషల్ డ్రైవ్ పెట్టి కాలనీలో మురికి కాల్వలు శుభ్రంగా ఉంచాలని శానిటరి ఇన్స్పెక్టర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) గంగాధర్, మున్సిపల్ కమిషనర్ రామలింగం, డిఇ కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా రంగినేని ఉమాలక్ష్మణ్ రావు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** బిజెపి కౌన్సిల్ సభ్యురాలిగా జిల్లా కేంద్రానికి చెందిన మాజీ కౌన్సిలర్ రంగినేని ఉమాలక్ష్మణ్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేర కు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర కౌన్సిలర్ సభ్యురాలిగా తన ఎన్నికకు సహకరించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు ను ఆమె బుధవారం కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రంగినేని ఉమాలక్ష్మణ్ రావుకు కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నికావడం పట్ల సంకినేని శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## లింగన్నను దర్శించుకున్న సంకినేని



**ప్రజాపక్షం/చివ్వెంల:** శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాతర సందర్భంగా బుధవారం భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు సంకినేని వెంకటేశ్వర్ రావు లింగమంతులస్వామిని బుధవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆయనతో పాటు భాజపా నాయకులు ఐతగాని జానయ్య గౌడ్, ఎండి వాజీద్ మీయా, సిరపంగి ప్రసాద్, సలిగంటి వీరేందర్, ఎండి అబిద్, పల్స మల్సూర్ గౌడ్, రంగినేని లక్ష్మణ్ రావు, చల్లమల్ల నర్సింహ్మాలు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

## సంక్షేమాన్ని మరిచిన కేంద్ర బడ్జెట్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించి తెలంగాణాకు మొండి చేయి చూపిందన్నారు. ఇప్పటికైనా కేంద్రం బడ్జెట్‌ను పున సమీక్షించి సంక్షేమ రంగానికి పెద్ద పీట వేయాలన్నారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్చంద్ర, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పాదూరి శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, రొండి శ్రీనివాస్, అయూబ్, రాంరెడ్డి, కోటిరెడ్డి, దేశింరెడ్డి, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.



# పూలరవీందర్‌ను గెలిపించుకోవాలి




**ప్రజాపక్షం/కోదాడ:** ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించి బిసిల సత్తా ఎంతో చాటుదామని మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పూటం పురుషోత్తమ రావు పటేల్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడలో మున్నూరుకాపు సంఘం నాయకులు, బిసి సంఘం నాయకులతో కలిసి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల రామారావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బిసిలను గెలిపించి బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడాలని, అగ్రవర్ణ కులాల ఆధిపత్యాన్ని అణిచివేయాలన్నారు. పూల రవీందర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందు బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్‌కుమార్, బత్తుల సిద్దేశ్వర్ పటేల్, జాతీయ హిందు బిసి మహాసభ అధ్యక్షులు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, పాలేటి రామారావు, కస్తూరి రాములు, వీరయ్య, జగన్‌మోహన్‌రావు, రామకృష్ణ, రామిశెట్టి రామకృష్ణ, చంద్రమౌళి, కుందురు వీరభద్రం, తాటికొండ సురేష్, గోపి పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం



**ప్రజాపక్షం/మునగాల:** గ్రామాల్లో యువత ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు యువకులు నడుం బిగించి ముందుకు దూసుకెళ్లాలని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి అన్నారు. బుధవారం మండలంలోని గణపవరం, కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో జరిగిన యూత్ కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గణపవరం, కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం గ్రామశాఖ యువజన కమిటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గణపవరం యూత్ అధ్యక్షునిగా మేడం దుర్గప్రసాద్, కార్యదర్శిగా పచ్చిపాల నాగరాజు, కొక్కిరేణి గ్రామ శాఖ యూత్ అధ్యక్షునిగా పిల్లి నరేష్, కార్యదర్శిగా కామళ్ల పవన్, తిమ్మారెడ్డిగూడెం యూత్ అధ్యక్షునిగా కొచ్చెర్ల భరత్, కార్యదర్శిగా తిమ్మారెడ్డి మధుసూదన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, అనంతరం వారికి నియామకపత్రాలు అందజేసినట్లు సాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరగాని మట్టయ్య, కాలె సామ్యేలు, పోటు అశోక్, షేక్ పాషా, పచ్చిపాల శ్రీను, బూసిపల్లి శ్రీనివాసరెడ్డి, సూరేపల్లి రమేష్, మునగలేటి వీరబాబు, పచ్చిపాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వెంకటనర్సయ్య



**ప్రజాపక్షం/అనంతగిరి:** బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామానికి చెందిన యడ్లపల్లి వెంకటనర్సయ్య బుధవారం ఎన్నికయ్యారు. ఈ మేరకు బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అదేశాల మేరకు వెంకటనర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజేపి రాష్ట్ర కమిటి తెలిపింది. ఈ సందర్భంగా వెంకటనర్సయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పార్టీని మరింత బలోపేతం చేయడంలో అన్ని వర్గాల ప్రజలు, పార్టీ శ్రేణులు కలిసి వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా బిజేపి పార్టీకి చేసిన కృషిని స్పందించి ఆయనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు ఆయన ఆనందం వ్యక్తం చేశారు. బిజేపి పార్టీ చేస్తున్న సేవలకు పలు రాష్ట్రాల ప్రజలు ముగ్దులై నరేంద్ర మోడిని వరుసగా ప్రధానమంత్రిగా ఎన్నుకున్నారని పార్టీ విశిష్ట సేవలు ప్రతి గ్రామానికి చేరవేయడంలో తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు శ్రీలతరెడ్డి, నాయకులు బొబ్బా భాగ్యరెడ్డి, కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, అక్కిరాజు యశ్వంత్, కనగాల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, అంజియాదవ్, చింతకుంట్ల సతీష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు వెంకటనర్సయ్యను అభినందించారు.

# కాంగ్రెస్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మాదిగలు రుణపడి ఉంటారు

### ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతబాబు మాదిగ



**ప్రజాపక్షం/కోదాడ:** ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న మాదిగలను గుర్తించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ అమలు చేసే మాదిగ జాతిలో వెలుగులు నింపిందని ఎమ్మార్పీఎస్ దక్షణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతబాబు మాదిగ తెలిపారు. వర్గీకరణ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా మంత్రి, కమిషన్ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎంఎల్ ఎ పద్మావతిరెడ్డి ఫ్లెక్సికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా సామాజిక స్ఫూర్తితో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన ఎస్సీ రిజర్వేషన్లను అన్ని కులాలకు అందించాలని ఆలోచించి మాదిగ ఉప కులాలకు మేలు జరిగేలా ప్రభుత్వం వర్గీకరణ చేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వర రావు, జిల్లా కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు ఏర్పుల శ్రావణ్, పిడమర్తి బాబురావు, శ్రీను, చంటి, వినయ్ పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరం

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోదాడ రూరల్ ఎఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిమిర్యాల ఉన్నత పాఠశాలలో డ్రగ్స్, సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అదేశాల మేరకు షీటీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, యువకులకు మద్యపానం, గుట్కా, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాలకు గురికావద్దని అన్నారు. ఏదైనా ఇబ్బందులు కలిగితే 1930 నెంబర్ కాల్ చేయాలని కోరారు. అనంతరం పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బేగం, పోలీసులు యల్లయ్య, గోపయ్య, కృష్ణచారి, నాగార్జున, వీరప్రసాద్, సతీష్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల మధ్య భాగస్వామ్యం, సమన్వయం ఉండాలి




**ప్రజాపక్షం/కోదాడ:** పాఠశాలల మధ్య భాగస్వామ్యం, సమన్వయం ఉండాలని కోదాడ మండల విద్యాధికారి సలీంషరిఫ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, తెలంగాణ మైనార్టీ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థులు ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా పాఠశాలలో విద్యా విధానం, పాఠశాలలో ఉన్న మౌళిక సదుపాయాలు, లైబ్రరి, సైన్స్, ల్యాబ్, ఆట స్థలము, విద్యార్థుల ప్రవర్తన, క్రమశిక్షణ, విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సందర్శించాలన్నారు. అనంతరం పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిజిఎంఆర్‌ఎస్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.మాధురి, ఉపాధ్యాయులు పద్మావతి, పద్మ, సరిత, బడుగుల సైదులు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పరీక్షలు, వైద్య శిబిరం

**ప్రజాపక్షం/మునగాల:** ప్రతి ఒక్కరు పౌష్టికాహారం మంచి తీసుకుంటూ పరిశుభ్రతను పాటిస్తూ ,చెడు అలవాట్లకు దూరంగ ఉండాలని వైద్యులు రవీందర్, పుష్పలత అన్నారు. బుధవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత పరీక్షలు, వైద్య శిబిరంను నిర్వహించారు. ఈసందర్భంగా మునగాల ఎంపిడివో రమేష్ దీన్‌దయాల్ మాట్లాడుతూ నిశ్చయి శిభిర్ వారు ఏర్పాటు చేసిన ఉచిత పరీక్షలకు రోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. రోగులకు బిఫి, షుగర్, తెమడ పరీక్షలు చేయించారు. రెండు వారాలకు మించి జ్వరం, దగ్గు, ఆకలి లేకపోవడం వంటి కారణాలుంటే రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టివి సూపర్‌వైజర్, ఎస్టీఎల్‌ఎస్ పిడమర్తి సైదులు, ఎస్‌టిఎస్ సుభాషిని, ల్యాబ్ టెక్నిషియన్ సతీష్, ఎఎన్‌ఎంలు భానుమతి, మమత, సరిత, పంచాయతీ కార్యదర్శి శ్వేత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రవి, ఆశా కార్యకర్తలు లింగమ్మ, రమణ, సైదమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీలో కనిపించని కార్యదర్శులు




**-11 గంటలకు కార్యాలయానికి..**
**మధ్యాహ్నం ఒంటిగంటకు తిరిగి ఇంటికి**
**-ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్యదర్శులు**
**-ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా,**
**దర్శనమిస్తున్న జెండాలు, స్థూపాలు**






**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** పాలేరు శాసనసభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నియోజకవర్గ తిరుమలాయపాలెం మండలంలో పంచాయతీ కార్యదర్శులు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ మొక్కుబడిగా కొలువులు చేస్తున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డిపిఓ పర్యవేక్షణ లేకపోవడం పంచాయతీ కార్యదర్శులు సమయపాలన లేకుండా ఇష్టానుసారం విధులకు వస్తున్నారు.మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా గ్రామాల అభివృద్ధికి సిసి రోడ్లు సైడ్ కాల్వలు బీటీ రోడ్లు నిర్మించేందుకు పాటుపడుతుంటే పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యానికి గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుంది. మండలంలోని అజ్మీర తండా, హైదర్ సాయిపేట, గోల్ తండా, బచ్చోడు తండా, మేకల తండా శుద్ధ వాగు తండా ఏనుకుంట తండా, మంగళ బండ తండా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారం గ్రామ పంచాయతీలకు వస్తు ప్రభుత్వ లక్ష్యాలను నీరు వస్తున్నారు. గ్రామాల ప్రజలు వివిధ అవసరాల కోసం ఉదయం గ్రామపంచాయతీ కి వెళ్తే పంచాయతీ కార్యాలయాలకు తాళాలు తీయపోవటంతో ప్రజలు నిరాశతో వెళ్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలకు ఉదయం 11 వరకు పంచాయతీ కార్యదర్శి రాకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థ పడుతున్నారు. వచ్చిన కార్యదర్శులు కూడా మధ్యాహ్నం ఒంటిగంట వరకు తిరుగు ప్రయాణం అవుతున్నారు. గ్రామాలలో కనీసం కార్యదర్శులు తడి చెత్త పొడి చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ వారాల తరబడి ఊళ్లో తిరగడమే మానేసింది. గ్రామాల్లో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాకాసి తండాలో మంచి నీటి కోసం ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. దోమల నివారణకు దోమల మందు వీధుల్లో ఫాగింగ్ చేయట్లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనంతటికీ కార్యదర్శులు సమయపాలన లేకుండా విధులకు వస్తున్న మండల అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన ఇష్టానుసారం విధులకు వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా కొన్ని గ్రామపంచాయతీలో వివిధ పార్టీ స్థూపాలు పార్టీ జెండాలు ప్రభుత్వ అభివృద్ధి శిలాఫలకాలు నేరుగా దర్శనమిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రులు అధికారులకు పదేపదే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని చెప్తుంటే పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో మిగిలిపోయిన వారిని వివిధ ప్రాంతాల్లో ఉన్న వారిని రీ సర్వే చేయమని ప్రభుత్వం చెప్పిన ఇంతవరకు పంచాయతీ కార్యదర్శులు ఏ గ్రామ పంచాయతీలో ప్రజలకు అవగాహన కల్పించలేదు నిర్లక్ష్య కార్యదర్శిలపై జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# వైభవంగా రెక్కల రామక్క జాతర

**-ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య**



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో కొమరం వంశస్తుల ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర ఈనెల 18 నుండి మొదలైంది. బుధవారం రెండో రోజు జాతరకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య హాజరై శ్రీ రెక్కల రామక్క అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర కార్యక్రమాలను దగ్గరుండి చూసుకున్నారు. జాతరలో తోటి వంశస్థులతో నృత్యం చేశారు. రెండు రోజు జాతరలో కొమరం వంశీయులతో పాటు చుట్టు పక్కల గ్రామాల, మండలాల, ఇతర జిల్లాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. జాతర సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి వాలీబాల్ టోర్నమెంట్‌లో యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈసందర్భంగా నేడు జరిగే నిండు జాతరకు అందరు ఆహ్వానితులే అని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ అమ్మవారి అనుగ్రహం పొందాలని వంశీయులు తెలిపారు. కొమరం వంశీయులు మాజీ జెడ్‌పిటిసి కొమరం, కాంట్రాక్టర్ కొమరం రామ్మూర్తి, హనుమంతరావు, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం సత్యనారాయణ, కొమరం రాంబాబు, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం సతీష్, మాజీ సర్పంచులు కొమరం శంకర్‌బాబు, కొమరం నరసింహారావు, కాంతారావు, రఘుపతి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టుకు సాగునీటిని అందించాలి

**-సమీక్షా సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా పకడ్బందీ ప్రణాళిక చేపట్టి కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో సాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి సరఫరాకి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయాలన్నారు. హెడ్ ఎండ్‌లో ఉన్న రైతులు, చివరి ఆయకట్టు రైతులకు నీరు చేరేలా సహకారం అందించాలన్నారు. నీటిపారుదల అధికారులకు ఈ విషయమై సహకరించాలని, ఈ దిశగా రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. నీటిపారుదల శాఖాధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వారి పరిధిలో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ చురుకుగా ఉండాలని, ఏ సమస్య ఎదురైనా పరిష్కరించేవిధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. రైతులు ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి సాగు చేస్తారని, పంటకు నీరు రాకపోతే నష్టపోతారని సైంటిఫిక్‌గా నీటిని కేటాయించాలన్నారు. సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తుతాయో ముందుగా అనలైజ్ చేసి అందుకనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత శాఖలు జాయింట్ టీమ్‌లుగా ఏర్పడి సమన్వయంతో వ్యవహరించాలన్నారు. గ్రామాల వారీగా టీముల ఏర్పాటు చేయాలన్నారు. నీటి విడుదల షెడ్యూల్ రూపొందించాలని, ఏ గ్రామం, ఏ ప్రాంతానికి ఎప్పుడు నీటి విడుదల చేసేవి ముందస్తుగా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు నీటి పారుదల ఇంజనీర్లతో టచ్‌లో ఉండాలన్నారు. ఏ ఒక్క రైతు సాగునీటి విషయమై ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎ. పద్మశ్రీ, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని ఆన్‌లైన్ మోసాలు

**-బెట్టింగుకు యువకుని బలి -ఆన్‌లైన్ మోసాలపై మరొకరి ఫిర్యాదు**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆన్‌లైన్ మోసాలు ఆగడం లేదు. చట్టరీత్యా ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ఏదో ఒక రకంగా మోసం చేస్తూ ఆర్థికంగా నష్టపరుస్తూనే ఉన్నారు. ఖమ్మం నగరంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన అజీదుద్దిన్ అనే యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌ల్లో తీవ్రంగా నష్టపోయి ఉరేసుకుని సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన అజీదుద్దీన్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లు నిర్వహించి రూ. 20లక్షల వరకు నష్ట పోయాడు. గతంలో ఒక సారి నష్టపోగా తండ్రి కొంత మేర చెల్లించాడు. ఆ తర్వాత తిరిగి అప్పులు చేయడంతో ఒత్తిడి పెరిగి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఖమ్మం నగరం ఇందిరా నగర్‌లో నివాసం ఉండే పి. రామిరెడ్డి అనే వ్యక్తి ఆన్‌లైన్‌లో లోన్ ఇప్పిస్తామని నమ్మబలకడంతో పలు దఫాలుగా వివిధ కంపెనీల పేరుతో ఎనిమిది లక్షల వరకు చెల్లించాడు. తీరా రుణం రాకపోగా తాను ఇచ్చిన డబ్బు కూడా తిరిగి వచ్చేపరిస్థితి లేకపోవడంతో లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించాడు. సైబర్ పోలీసులతో పాటు ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశాడు.

# విశ్రాంత ఉద్యోగులు ఒత్తిడికి దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/ఖమ్మం :** విశ్రాంత ఉద్యోగులు ఒత్తిడికి దూరంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారని విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ తెలిపారు. బుధవారం స్తంభాద్రి ఆసుపత్రిలో గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ మానవ శరీరంలో అత్యంత ప్రధానమైన అవయవం గుండె అని గుండెపై మన జీవనశైలి, అలవాట్ల ప్రభావం ఉంటుందన్నారు. మధుమేహం, రక్తపోటు, అధిక బరువును తగ్గించుకోవాలని ఆయన సూచించారు. మద్యపానం సేవించరాదని కనీసం ఒక అరగంట పాటు నడవడం మంచిదన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ అధికారులు జే. నర్సింహారెడ్డి, పుల్లయ్య, వెంకట నారాయణ, సుబ్బారావు, గౌస్‌పాషా, వై. బోగేశ్వరరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పన్నులు వసూలు పరిశీలన



**ప్రజాపక్షం/వైరాః** వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో జరుగుతున్న ఇంటి పన్నుల వసూలు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం వైరా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు పలు వార్డుల్లో పర్యటించి టాక్స్ వసూలు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ ప్రజలందరూ మున్సిపాల్ టాక్స్ చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి చేయూతను అందించాలని అన్నారు. ఇప్పటికే ప్రతి వార్డులో మున్సిపాల్ సిబ్బంది సంబంధిత అధికారులు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా డోర్ టు డోర్ ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించి పూర్తిస్థాయిలో పన్నులు చెల్లించేందుకు భాగస్వాములు కావాలని కమీషనర్ వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మువ్వా కార్యాలయంలో ఎంపీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు క్యాంపు కార్యాలయంలో ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వా అభిమానులు కేక్ కట్ చేసి ఎంపీ రఘురాం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టా ప్రసాద్, కొత్తూరు కోటేశ్వరరావు, కాల్నేని రాజేష్ , అల్లాడి రాంబాబు, పొంగులేటి, మువ్వా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌ని గెలపించండి



**ప్రజాపక్షం/ తల్లాడ :** ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం జాక్టో బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌ని గెలిపించాలని ఎస్‌టియు స్టేట్ రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి కోరారు. బుధవారం తల్లాడ మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో ఉపాధ్యాయుల అధ్యాపకుల సమస్యలపై ప్రాతినిధ్యం జరగడం లేదని, ఫలితంగా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 27న జరగబోయే ఉమ్మడి వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ అధ్యాపకులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు పూల రవీందర్‌కి వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.కరామత్‌అలీ, చిరంజీవిలు, ఉషశ్రీ, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.